# స్వప్న విరహి

రచన:
శ్రీ. జి. విజయరత్నం.

అది ప్రశాంత వాతావరణం. అప్పుడే రాత్రి పన్నెండు గంటలు చూపిస్తూ ప్రక్క కాటన్ మిల్ సైరను ఘుయ్ మంది. అంతా నిర్మానుష్యంగా ఉంది. ప్రక్కనే కీర్రుమంటూ ఓ సహకారవనం. అవనానికి దాపున పచ్చగా పెరిగిన వరిపైరుః ఆ వరిపైరు మధ్య ఓ బావి, ఆ బావిలో ఓ కప్ప భోరుమంటూ శబ్ధం చేస్తూంది. ఇంకా వర్షం కావాలనేమో! ఆ వరిపైరుల మధ్య హాయిగా కాలం గడిపే ఓ విద్యార్థి జంట వుండేది. వారికిద్దరికి రాత్రి అజామున ఆ పని తప్ప మరేమీ లేదు. ఏవేవో మాటలాడుకొనేవారు ఏమని? జీవితంలో ఏ స్త్రీగాని ఏ పురుషుడు గాని ఒక్కరినే ఒక్కసారే ప్రేమించాలని, అది వారి ఆఖరు కలయికగా గూడ మాట్లాడుకొన్నారు. ప్రక్కనే వేసంగి సెలవులు దాపురించిన్నై... పాపం వీరిమధ్య అఘోరమైన యెడబాటును కలిగించిన్నై. తరువాత తిరిగి వా రెప్పుడూ కలుసుకొని ఎరుగరు. తిరిగి బడి తెరచారు. టక్కుమని జాబులు రావడం మానేసిన్నై. పాపం తన ప్రియురాలు 'కుమారి' కోసం ప్రియుడు 'విజేయ్' ఎన్నిజాబులు వ్రాసిన తిరుగలేదు. మరుసటిరోజే తన స్నేహితుడు 'మణి'వద్దనుండి ఓ ఉత్తరం వచ్చింది. 'స్త్రీ హృదయం స్థిరమైనది కాదుగదా? అందుకనే నీ ప్రియురాలు 'కుమారి' నిన్ను మరచి నూతనప్రియుడు రాజాతో కలసి స్వర్గాన్నను భవిస్తుందని' ఆ మాటచదివిన విజేయ్ కు వెర్రి పట్టినట్లైంది. ఇది నిజమా! అబద్ధమా! అనుకొని మరుసటిరోజే బయల్దేరాలనుకొన్నాడు. ప్రొద్దుక్రుంకింది. రాత్రి సమీపించింది. ఎనలేని ఆవేదను మ్రింగుకొంటూ తన శయ్యపై మేను వ్రాల్చాడు. కొద్దిసేపటికే నిద్రాదేవి తన్ను మోహించింది. వెంటనే తనకో పీడకల దాపురించింది. ఆ కలలో ఈలాగా తయారైయాడు.

తన గదిలోనుండి వెలుపల కొచ్చాడు. ఆకాశంవైపు చూశాడు, వర్షం వస్తూందేమోనని మేఘాలు శరవేగంతో ఆకాశనాథుని చుట్టేస్తున్నయ్ నల్లని ఆకారంతో. కాని ఇతను ఒక తీర్మానంతో కుమారిని కలుసుకోవలయునని బయలుదేరాడు. మంచి రాత్రిలో పయనిస్తున్నాడు. దార్లు కానరావడం లేదు. మెరుపుతీగలు ధగ్గుమని మెరుస్తున్నాయ్. మేఘనాధుడు తమ ఢమఢమ శబ్దాలతో లోకాన్ని బెదరిస్తున్నాడు. ఛలి కరుస్తోంది. మంచు కాళ్ళను గిల్లుతోంది. ప్రక్కవాడిగా నున్న గడ్డిపోచలు బాగా ఇతని పాదాలను కోసేస్తున్నాయ్. మంచు బిందువులతో రక్తం కలసి ఆ బంధువులను ఎర్రగా మార్చేస్తూంది, బాధ పాపం ఆతనికి, బాధ అనిపించేలా లేదు! యెందుకంటే తన్ను మోసం చేసిన ఆ కుమారిమీదే తన ధ్యాస. యేవేవో పిచ్చిపిచ్చి మాటలు వాగుకొంటూ వెళ్ళిపోతున్నాడు. రాత్రంతా నిద్రలేదు. అట్లాగే నడుస్తూ మంచి ఘీంకారణ్యం చేరు

కొన్నాడు. ప్రకృతి నిద్రపోతూంది. క్రూర మృగాల నిద్ర సవ్వడి అతి భయంకరంగా వుంది. యే క్రూరమృగం నోటిలో పెట్టుకుంటుందో! నన్న భయంకూడా ఈతనికి తోచలేదు. ప్రక్కనే ఏరు సవ్వడి గలగలమంటూంది. పర్వతాలు చుట్టూ నిలబడి ఉన్నాయ్. కొలనులోని కమలాలు తెల్లగా కనుపిస్తున్నాయ్. ఆకాశం నుండి గర్జన భయంకరంగా బయలుదేరింది. మెరుపుతీగలు ప్రజ్వలిస్తున్నాయ్. వర్షం బయలుదేరింది. భోరున కురుస్తోంది. క్రూరమృగాలు గర్జన చేస్తూ పచార్లు చేస్తున్నాయి. పెద్దపెద్ద చెట్ల కొమ్మలు ఒక్కటొక్కటే విరిగి పడుతున్నాయి. వాటిమధ్య అనాధిగా పరుగెడ్తున్నాడు విజేయ్. చుట్టూ కొండలనుండివచ్చిన నీరు, అడవికి మధ్యభాగాన; ఢీకొని పెద్దశబ్దాలతో అడవినంతా దద్దరిల పరుస్తున్నాయ్. అంతా నీటిమట్టమై పోయింది. గుంటలు, మిట్టలు, రాళ్ళు. చెట్లూ, యేమీ తెలియడం లేదు. పాపం ఏస్తూండగా బోర్లకిలపడ్డాడు. నుదుటిమీద మంచి దెబ్బపడింది రక్తం కారుతోంది. వర్షం యింకా ఎక్కువౌతోంది కాళ్ళు కొంకర్లు తిరుగుతున్నాయ్. గడ్డం మాసివుంది. వెంట్రుకలు పిడసగట్టినయ్, చెట్లకు తగుల్కొని గుడ్డలు చినిగిపోయినయి. వస్తూండగాను పెద్దచెట్టు రెమ్మ ముఖానికి పడింది, బాగా దోక్కొని పోయింది, రక్తం కారుతోంది. అలాగే నడుస్తూ పోతుండగా ఓ పెద్దమొక్క మీదపడ్డాడు; డొక్కలో మంచిదెబ్బ తగిలింది. ఇంకా కొంచెందూరం పోయేసరికి పెద్దబండ బొరియలో కాలు చిగుల్కొనివిరిగిపోయింది. కుంటుకుంటూ రక్తాన్నే ఆహారంగా తీసుకొంటూ వస్తున్నాడు. దూరాన దెయ్యాలమల్లె వెంట్రుకలు విరియబోసుకొని ఉంది. ఈత చెట్లవరుస అక్కడికి పోతే బావుండునని. ఆత్రుతగా ఆ చెట్ల మధ్యగా నడచాడు. పాపం! విజేయికు తెలీదు. ఆ చెట్లవద్దనుండి ఓ ఆఘాతం ప్రవహిస్తుందనీ! అందులో పడ్డాడేమో? దిగాలున మెలుకవ, వచ్చి 'కుమారి' అని అరచాడు భయకంపితుడై లేచి, తిరిగి నిద్రరాలేదు.

